ANDHRA BHOOMI
SECUNDERABAD. ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Regd. No. H/SD-6.

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాబినెట్	249 చ.సెం.మీ. వరకు సెం.మీ.	18 4.40
కంట్రాక్టు	250 చ.సెం.మీ. 12 నెలలకు	8.30
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అర్థశాస్త్రాలు సెం.మీ.		4.40
ప్యానల్స్, క్యాబినెట్		33.00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు		27.50

(సర్‌చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

అనాథశ్రమం
(అభ్యర్థనకైన బట్టల పోరుమ్)
కోఠి బస్‌స్టాండ్ హైదరాబాద్ ఫోన్ 66001
ఉచిత బహుమతులు
తీసుకోడానికి ఆహ్వానిస్తుంది.
ఈ ప్రత్యేక ఏర్పాటు ప్రసిద్ధ మిల్లులకేస్తున్నాయి.
సూటింగులు - షర్టింగులు - చీరలు ఇతర వస్త్రాలు
కొత్త డిజైన్లలో వచ్చాయి. వచ్చిచూడండి.

సంపుటి : 15 సంచిక 162 • సికిందరాబాద్ 19—3—1974 మంగళవారం • 4 పేజీలు : 14 పైసలు

17 కోట్ల లోటుతో అసెంబ్లీకి 'వోట్ ఆన్ అకౌంట్' అంచనాల సమర్పణ

బకాయిల వసూళ్ళు, అదనపు పనరుల సమీకరణతో తరుగు పూడ్చుకోగలమని ఆర్థిక మంత్రి ఆశాభావం

ఫైనాన్స్ కమిషన్ సిఫార్సుల ఫలితంగా వివిధ పథకాలకు ఇతోధికంగా నిధుల కేటాయింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 18

వచ్చే సంవత్సరం ఆయ వ్యయాలన్నింటినీ లెక్కలోకి తీసుకొంటే 17 కోట్ల 20 లక్షల రూపాయల తరుగు ఉండేటట్టు, ఆర్థికమంత్రి శ్రీ సూరల రామచంద్రా రెడ్డి నేడు రాష్ట్ర విధానసభకు "వోట్ ఆన్ అకౌంట్" సమర్పించారు.

వసూళ్ళ యంత్రాంగాన్ని పటిష్టం చేసి, ఆదాయాన్ని పెంచుకోవడంద్వారా, కేంద్రం నుండి ఇంకా ఎక్కువ నిధుల్ని రాబట్టుకోవడంద్వారా, అదనపు వనరుల్ని సమీకరించడంద్వారా ఈ కొరతను భర్తీచేయాలని ఆశిస్తున్నట్టు ఆర్థిక మంత్రి వివరించారు. అదనపు వనరుల సమీకరణ కృషిలోభాగంగా కొన్ని చర్యలను ఇదివరకే విధానసభలో ప్రకటించారు ఇప్పుడు వాటికితోడు స్టాంపు చట్టాన్ని సవరించి మరికోటి ఇరవైలక్షల రూపాయల ఆదాయాన్ని ఆర్జించాలని సంకల్పించారు.

పాత పద్యూటీల సవరణకు సంబంధించిన చట్టం సవరణ బిల్లును ఈ సమావేశాలలోనే ప్రవేశపెడుతామని ఆయన ప్రకటించారు "లక్జరీ టాక్స్", "లాటరీ టాక్సు" విషయంలో సాపద్యూటీలను కమతిలద్దం చేసారు ఇప్పటి డ్యూటీలో ఈ దర్యాపల కొద్ది మార్పులతో పెడగుతాయని ఆయన చెప్పారు.

ఈసారి అంచనాలను నూతన వర్గీకరణ పద్ధతిలో రూపొందించారు

రెవిన్యూ శాఖ కింద 1974-75 సంవత్సరంలో ఆదాయం 448కోట్ల 78లక్షల రూపాయలు. అందు 484కోట్ల 8లక్షల రూపాయలు కాగా రెవిన్యూ శాఖ కింద మిగులు 14కోట్ల 71లక్షల రూపాయలు.

రెవిన్యూ శాఖ 89-వికి రాని పెట్టబడి వస్తుల 89వ ఆదాయం 188కోట్ల 87 లక్షల రూపాయల ఇవి వస్తుల 89 వ చెల్లింపులు 170కోట్ల 77లక్షల రూపాయలు కాగా తరుగు 31కోట్ల 90లక్షలరూపాయలు రెవిన్యూశాఖ 89-వి మిగులుమీ లక్కలో తీసుకొంటే మొత్తం బడ్జెట్‌లో తరుగు 17 కోట్ల 2 లక్షలు

కొత్త సంవత్సరం బడ్జెట్‌లెక్కలు 16కోట్ల 8 లక్షల తరుగుతో ప్రారంభమైంది

పాంతాలలో సహాయ కార్యక్రమాలు కొనసాగించవలసి రావడం. అందోళన సమయంలో సమ్మె చేసిన ఉద్యోగులకు చెల్లించవలసిన మొత్తాన్ని మొదట బడ్జెట్‌లో లెక్కవేసుకొనక పోవడంవల్ల కిందటి యేడాది నుండి పనుత బడ్జెట్‌కు ఈ 16కోట్ల 8 లక్షల తరుగు వచ్చింది.

80లక్షల టన్నుల ధాన్యాలు

ఈ యేడాది మిగిన్నయా లేవంత గరిష్ట సాలులో 80 లక్షల టన్నులు మీరుతు ఆహారధాన్యాల ఉత్పత్తి జరిగినట్లు శ్రీ రామచంద్రారెడ్డి తమ ప్రసంగంలో తెలియజేశారు. 19 శ్రీ లరిగి తరువాతలో గరిష్ట ఉత్పత్తి 77 లక్షల టన్నులు అవగతమౌతుంది, రబీ పంట పరిస్థితి కూడా శ్రీకాకుళం, విశాఖపట్నం, పశ్చిమగోదావరి లోని కొన్ని ప్రాంతాలు మినహాయిస్తే తమ్మ రాష్ట్రం అంతటా పంటలు బాగా పండాయని ఆయన చెప్పారు.

ఉత్పత్తిరంగ, పంపిణీ రూపేణా రాష్ట్రంలో అతి లక్షల టన్నుల బియ్యం పంపిణీ కిరణాలకు అందుబాటులోగా, అందవలసిన, అప్పుడే కిలోల 19వేల టన్నుల ధాన్య సేకరణ పూర్తయినట్లు అంకయంతి వెల్లడించారు. రాష్ట్ర వ్యయం బ్యాలెంటు ధరలు పెరుగుతున్న తరుణంలో, పంపిణీ ధాన్యాన్ని పరిమితంచేయకుండేందుకు 19 820 లోపల దుకాణాలను ఏర్పాటుచేయడానికి ఎక్కువ అధికారం నిచ్చారు.

ఇప్పటికీ ఇప్పుడిస్తున్న వెలకు 210 రూపాయలు అది 240 రూపాయలకు పెంచటానికి పోనుగా ధాన్యయేటుకు 260 నుండి 275 రూపాయలకు పెంచుతామని ఆరోగ్యమంత్రి శ్రీ రామచంద్రులు జూనియర్ డాక్టర్ల ప్రతినిధులకు చెప్పారు

ఇవాళ ఉదయం దాదాపుంది జూనియర్ డాక్టరు అసెంబ్లీ భవనం ముందు గుమిగూడి ఆరోగ్య మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. కరపత్రాలు పంచి పెట్టారు తమ ఇబ్బందుల గురించి శాసన సభ్యులకు ఎరుకపరిచారు.

జూనియర్ డాక్టర్ సంఘం కార్యవర్గ సభ్యులు ఉస్మానియా మెడికల్ కాలేజీలో హాజరయిన సమావేశానికి తీసుకొనిపోయి ఉంచి

(మిగతా పేజీలో)

అసెంబ్లీ ఘెరావ్ సందర్భంగా పాట్నాలో తీవ్ర దౌర్జన్యకాండ

పోలీసు కాల్పుల్లో మృతులసంఖ్యపై భిన్నమైన అంచనాలు: శాంతిరక్షణకై సైన్యం తరలింపు

పాట్నా, మార్చి 18 (పి.టి.ఐ)

బీహార్ శాసన సభను విద్యార్థులు సమర్థవంతంగా ఘెరావ్ చేసిన సందర్భంగా జరిగిన దౌర్జన్యకాండను అణచివేసే నిమిత్తం నగరంలోని వివిధ చోట్ల పోలీసులు నేడు ఇక్కడ జరిపిన కాల్పులలో మృతి చెందిన వారి సంఖ్య కనీసం ఐదైనా ఉంటుందని భావిస్తున్నారు అయితే, అధికారులు మాత్రం ఇద్దరే మృతి చెందినట్టు ప్రకటించారు.

నేడు జరిగిన మర్డనలలో మెజిస్ట్రేటు, పోలీసు అధికారులు 40 మంది గాయపడి ఉంటారని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ప్రదర్శనలలో 24 మంది గాయపడి ఉంటారని అయన చెప్పారు ఇదుగురు మృతిచెందారనేది సరికాదని అయన అన్నారు.

విద్యార్థి సంఘాల సమావేశంలో జరిగిన పరిణామాలకి, పోలీసులకూ మధ్య తీవ్ర సంఘర్షణలు జరిగి పరిస్థితి కమిందరడంతో శాంతిభద్రతల పరిరక్షణలో సివిల్ అధికారులకు తోడ్పడే నిమిత్తం పగలు 2గంటలకు సైన్యాన్ని రంగంలోకి దించారు అయితే దౌర్జన్య దర్శకాండ, దహనకాండ కొనసాగించడంతో పాట్నా నగరంలో కర్ఫ్యూ విధించారు

పోలీసుల రైఫిల్ మార్గాన్ని ధ్వంసం చేయడం వల్ల రాత్రి రిజ్వేలోని ప్రధాన మార్గంలో పగలు 11 గంటల నుండి రాళ్ళను రద్దు చేసారు ఢిల్లీ హౌరా ఎక్స్‌ప్రెస్‌ను వేరు మార్గంలోకి మళ్ళించారు బక్రీద్ పండగ జరిగిన ఆదివారం ఎక్స్‌ప్రెస్‌ను ముగలసరాయ్‌కి తిప్పి పంపారు. లోకల్ రైళ్ళను నిలిపివేశారు

పాట్నా జంక్షన్ వద్ద పాట్నా-టాటా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన మూడు బోగీలకూ, ఒక ట్రక్కుకు అగ్నిసంస్కారం జరిపారు. రద్దు పోయిన జనసమూహం గూడ్స్‌షెడ్‌నుకూడా దగ్ధం చేసింది అగ్నిమాపక దళంవారు అక్కడకు చేరుకుంటూ అటకాయించారు

దరల పెరుగుదల, పొలాల యజమాన్యంలో అవినీతి ఏ పనుపుకున్న నిరుద్యోగం మొదలైన సమస్యలపై కమ్యూనిస్టేతర విద్యార్థి సంఘాలతో కూడిన విద్యార్థి కార్యాచరణ సమితి పిలుపుపై నేడు ఘెరావ్ కార్యక్రమం సాగింది

శాసనసభ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేడు నగరంలోని అనేక హోటళ్ళు, దుకాణాలు మొదలైన వెనక్కి దగ్గమైయి

శాసనసభ ఉభయసభల సంయుక్త సమావేశాన్ని ప్రతిపక్ష పార్టీలు నేడుబాయ్‌కాట్ చేయాయి

జనసమూహం నిప్పుపెట్టిన ఫలితంగా "పిర్పంతి టి" "పటిపి" పత్రికా కార్యాలయాలు ధ్వంసమయాయి ఆ పత్రికా కార్యాలయాల భవనాలలో నేడు పొయం తం కూడామంటలు రగులుతూనేఉన్నాయి

సాదత్‌తో స్వరణ్ సింగ్ చర్చలు

కిరో, మార్చి 18 (రాయిటర్)

తుర్కీపు అధ్యక్షుడు అన్వర్ సాదత్‌తో భారత విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్‌ను నిన్న ఇక్కడ కలుసుకుని సంభాషణలు జరిపారు అల్జీర్స్‌లో జరిగే అలీనరాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశంలో పాలొనడానికి వెళుతూ స్వరణ్ సింగ్ ఇక్కడకు వచ్చారు

స్వరణ్‌సింగ్ కిరో విమానాశ్రయంలో నుండి నైరుతిదిశ దాకా పాంగంలోని మీత్‌అబుల్ కోమ్ పట్టణంలోని సాదత్ స్వగృహానికి వెళ్ళారు అక్కడ వారిద్దరి మధ్య చర్చలు జరిగాయి జరేమీ మాట్లాడుకున్నదీ పత్రకటనేమీ విడుదలచేయలేదు

స్వరణ్‌సింగ్ కిరో విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పశ్చిమార్థంలో శాంతిస్థాపనకు అంబులు యత్నిస్తున్నారని, భారత అలీన దేశాల మద్దతు ఉంటుందని ఆశిస్తున్నట్టు మధ్య ప్రాచ్య వార్తాసంస్థ పత్రకటించింది

అమెరికాకు చమురు సరఫరాపై నిషేధం రద్దు

వియన్నా, మార్చి 18 (రాయిటర్)

అమెరికాకు చమురు సరఫరాపై విధించిన నిషేధాన్ని రద్దుచేస్తూ అరబ్‌రాజ్యాలు నేడు నిర్ణయం గైకొన్నాయి.

చమురు ఉత్పత్తి చేసే ఏడు అరబ్ దేశాల మంత్రుల సమావేశంలో ఆ నిర్ణయం జరిగింది నిషేధాన్ని తొలగించడానికి లిబియా, సిరియాలు అంగీకరించకపోయినప్పటికీ లిబియా చమురు వ్యవహారాల మంత్రి చెప్పారు నిషేధం రద్దుకు అల్జీరియా ఉంటే, లిబియా తటస్థం దేశాలు అంగీకరించాయి.

చికిత్సకై ముజీబ్ నేడు మాస్కోపయనం: ఢిల్లీ పర్యటన రద్దు

ఢాకా మార్చి 18 (పిటిఐ)

గొంతుకకు సంబంధించిన క్యాన్సర్ చికిత్సకై బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ రేపు మాస్కోకు బయలుదేరి వెళుతున్నారు

చికిత్సకై ముజీబ్ మాస్కో వెళుతున్నప్పుడు ఢిల్లీ యాదాలు కలిసి తీరే నుండి ఆగవలసిన ఇందిరా పర్యటన రద్దయినట్టు అధికారికంగా ప్రకటించారు

ఆరోగ్య మంత్రితో జూనియర్ డాక్టర్ల చర్చలు విఫలం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ మార్చి 18

ఆరోగ్యమంత్రి శ్రీ కె రామచంద్రులతో జరుపుతున్న చర్చలు విఫలమైనాయని ఆంధ్ర ప్రదేశ్ జూనియర్ డాక్టర్ సంఘం ఒక పత్రికా ప్రకటనలో నేడు తెలియజేసింది.

తమకు ఇస్తున్న ఉపకార వేతనంలో కొద్దిపాటి హెచ్చింపు చేయడానికి ఆరోగ్య మంత్రి సిద్ధపడ్డారని అయన ఇస్తానన్న మొత్తం ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే అత్యల్పమని అందుచేత మంత్రి ప్రతిపాదనను తమ ప్రతినిధులు తోసిపుచ్చారని జూనియర్ డాక్టర్ సంఘం ప్రకటించింది

గ్రాడ్యుయేటుకు ఇప్పుడిస్తున్న వెలకు 210 రూపాయలు అది 240 రూపాయలకు పెంచటానికి పోనుగా స్నాతకోత్తరులకు 260 నుండి 275 రూపాయలకు పెంచుతామని ఆరోగ్యమంత్రి శ్రీ రామచంద్రులు జూనియర్ డాక్టర్ల ప్రతినిధులకు చెప్పారు

ఇవాళ ఉదయం దాదాపుంది జూనియర్ డాక్టరు అసెంబ్లీ భవనం ముందు గుమిగూడి ఆరోగ్య మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. కరపత్రాలు పంచి పెట్టారు తమ ఇబ్బందుల గురించి శాసన సభ్యులకు ఎరుకపరిచారు.

జూనియర్ డాక్టర్ సంఘం కార్యవర్గ సభ్యులు ఉస్మానియా మెడికల్ కాలేజీలో హాజరయిన సమావేశానికి తీసుకొనిపోయి ఉంచి సమావేశం జరుగుతూనే ఉంది

మెడికల్ కాలేజీల గుర్తింపు రద్దుచేసి ఇండియన్ మెడికల్ కౌన్సిల్ గా కొన్న నిర్ణయాన్ని సంబంధిత కార్యవర్గం తీవ్రంగా గర్హించింది ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది

తమ కోర్కెలకు మద్దతుగా సమ్మె సాగించడానికి సిద్ధమేనని గాంధీ మెడికల్ కాలేజీ విద్యార్థులు నిర్ణయించుకున్నారని ప్రకటనలో తెలిపారు

కర్ణాటక అసెంబ్లీకి ఉప ఎన్నికలో ప్రతిపక్ష కాంగ్రెస్ గెలుపు

మైసూర్, మార్చి 18 (పి.టి.ఐ)

కృష్ణరాజ నియోజక వర్గం నుండి కర్ణాటక విధాన సభకు జరిగిన ఉపఎన్నికలో ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థుడు ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎమ్ వెంకటలింగయ్యతన సమీప పత్యర్థి శ్రీ హెచ్ గంగాధరప్ (జ.సం) పై 8700 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు

ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యోగుల సమ్మె ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు మార్చి 18

కార్మికుల సాధారణ సమ్మెలో ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యోగులు, యూనివర్సిటీ నిర్వహణలో కింద ఉన్న కళాశాలల ఉద్యోగులు సుమారు ఐదువేల మంది నేటి నుండి నిరవధిక సమ్మె బట్టున్నారు.

వేతనాల సమస్యల సవరణ పదవీ విరమణ వయఃపరిమితి హెచ్చింపుతో పాటు తమ కోర్కెలపై ఇటీవల కొనసాగుతున్న నిరాహారదీక్షకు అస్మానియా యూనివర్సిటీ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘం పిలుపుమేరకు సంతరించుకొని నిరవధిక సమ్మె పూనుకుంటున్నట్టు ప్రకటించింది.

ఎస్.టి.బి.సి. పోలు, వాటిలగల తరగతి సిబ్బంది సమ్మె పలితంగా యూనివర్సిటీ అధికారులపైకి ఆందోళనం నిర్వహించింది అయితే తరగతులు మామూలుగా సాగాయి

పని పనివారు కూడా సమ్మెలో పాలొన్నారు పదమూడు హాస్టళ్ళలోని దాదాపు 1600 మంది విద్యార్థులు నేడు భోజనం తరువాతనే హాస్టల్ విద్యార్థుల తమ ఇబ్బందిని తెలుపగా, హాస్టలు వేసుకోకుండా రోజు వారి నిలువంపు ఎని కొయడానికి పంట పనివారు సమ్మతించినట్లు చెబుతున్నారు ఈ నిర్ణయంపట్ల ముగురు విద్యార్థి నాయకులు కృతజ్ఞతలు ప్రకటించారు ఆర్ట్స్ కాలేజి ఇంజనీరింగ్ కాలేజి, లా కాలేజి విద్యార్థి నాయకులు జారీచేసిన సంయుక్త ప్రకటనలో, సమ్మె జరుగుతున్న ఉద్యోగుల పట్ల సంఘీభావాన్ని ప్రకటిస్తూ వారి కోర్కెలను తక్షణం అంగీకరించకపోతే తాము కూడా సమ్మెలో పాలొనగలమని తెలిపారు

అధికారుల ప్రకటన

"ఉద్యోగులలో ఒక వర్గం వారు చట్ట విరుద్ధమైన సమ్మెకు అవ్వివ పోటీనుకు భాగం వహించడం యూనివర్సిటీ ఉద్యోగులు చాలా మంది నేడు డ్యూటీకి హాజరయ్యారని" ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు ఒక పత్రికా ప్రకటనలో చెప్పారు

"బయటివారు అటకాయించినందువల్ల నేడు అధికులు హాజరు కాని ఉద్యోగులు రేపటి నుండి రావచ్చునని. 19వ తేదీ నుండి డ్యూటీకి పత్రమంగా హాజరవటంతో ఈనాటి గైర్హాజరీని మాఫీచేయడం జరుగుతుందని" ఆ ప్రకటనలో చెప్పారు.

పార్టీ పునర్నిర్మాణానికి చర్యలు అవసరం

సంఖ్యాబలం కొంత తగినా సంకోచించరాదని ప్రధాని ఇందిరా గాంధీ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18 (పి.టి.ఐ)

ప్రతిపక్షపార్టీల సవాళ్ళను ఎదుర్కొనడానికి, పార్టీ విధానాలు, కార్యక్రమాలను అమలు పరచడానికిగాను కాంగ్రెస్‌పార్టీని అన్ని స్థాయిలలోనూ పునర్నిర్మించి పటిష్టం చేయడం అత్యవసరమని ప్రధాని ఇందిరాగాంధీ నేడు చెప్పారు

ఉస్మానియా విశ్వవిద్యాలయం తన శ్రీమతి సందిగ్ధ గౌరవార్థం కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేడు ఇక్కడ ఏర్పాటుచేసిన సత్కార సభలో పసంగిస్తూ అమె పైవిధంగా అన్నారు

కొంతమేర సంఖ్యాబలం తగ్గినప్పటికీ అంతిమవిజయం పోరాటంలోదాంలో అమె అన్నారు

డిప్యూటీ స్పీకర్ పదవికి జగన్నాథరావు రాజీనామా

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ మార్చి 18

తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ అభివృద్ధి సమితి అధ్యక్షుడుగా నియమితుడైన శ్రీ సి. జగన్నాథరావు డిప్యూటీస్పీకర్ పదవికి నేడు రాజీనామా ఇచ్చారు

రాజీనామా నేటి నుండి అమలులోనికి వస్తుందని స్పీకర్ శ్రీ పి రంగారెడ్డి నేడు అసెంబ్లీలో ప్రకటించారు

సినీనటి విజయశ్రీ మృతి

మద్రాస్ మార్చి 18 (పి.టి.ఐ)

సినీనటి విజయశ్రీ నిన్న రాత్రి ఇక్కడ మృతి చెందారు విషం తీసుకున్నట్టు అనుమానం తలగగానే ఆసుపత్రికి తీసుకువెళ్ళారు అయితే, మార్గ మధ్యంలోనే అమె మృతి చెందారు

అమె వయస్సు 32 సంవత్సరాలు ఒక హిందీ సినిమాతో సహా పలు తెలుగు, తమిళం, మలయాళ చిత్రాలలో అమె నటించారు

రజతోత్సవ సంవత్సరం
హైకోఫ్యాబ్రిక్స్
ఉగాది పండుగ స్వాగతాలు
తి. 19.3.74 నుండి 31.3.74 వరకు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే అనుమతించబడిన
10% ప్రత్యేక రిబేటు
మా అన్ని హైకోఫ్యాబ్రిక్స్ విక్రయశాలలో
మరియు
అన్ని పారమిక లేనేత సహకార సంఘాలలో
మరియు
3-4-487 రాంగోపాల్‌పేట సికిందరాబాదు 8/81 సీవన్‌రోడ్ వరంగల్‌లో
తగ్గింపు కౌంటర్లలో 10% నుండి 50% ధర తగింపుతోపాటు
10% రిబేటు కూడా యివ్వబడును.
హైదరాబాదు కేంద్ర లేనేత సహకార సంఘం లిమిటెడ్ నాయకుడుగూడా
హైదరాబాదు-500029 ఆం ప

సామాన్యుడి పరిస్థితిని మెరుగుపరచనిబడ్జెట్

ప్రతిపక్షనాయకుల వ్యాఖ్యలు, విమర్శలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 18

"అసంతృప్తికరం" "అర్థరహితం" "అంతులేనిగారడీ" ఇత్యాదిమాటలతో ప్రతిపక్ష సభ్యులు నేడు రాష్ట్ర బడ్జెట్‌పై వ్యాఖ్యానాలు చేశారు

సి.పి.ఐ పక్షనాయకుడు శ్రీ పేరులి పతి శ్రీ కృష్ణ ఎనుపులతోపాటు నిజ్యాపరి పనువులకొరత, గృహవసతి కొరతవంటి మౌలికమైన ప్రజాసమస్యలకు బడ్జెట్‌లో తగిన పరిష్కారాలను సూచించలేదని అన్నారు

బడ్జెటరి విధానాన్ని మౌలికంగా మార్చి వేస్తున్నామని ఆర్థికమంత్రి అన్నారేకాని విధానానికి లోక్కంపు విధానంలో తప్పలయిన పరిశీలిస్తున్న మార్పేమీ లేదని అన్నారు హెచ్ గిసెవ్ పంట నాయకుడు శ్రీ రంగారావు బడ్జెటు బాగా విరుద్ధాకారంగా, విరాకారంగా ఉన్నదని అనారు. విద్యుత్ ప్రతారోగ్యానికి తీసుకున్న కేటాయింపులు బాగా స్వల్పంగా ఉన్నాయని అన్నారు మెట్రోపాలిటన్ నెట్వర్కు ప్రణాళికలేదు విద్యుచ్ఛక్తి కొరత ఉన్నదని ప్రభుత్వ అసమర్థతవల్ల వ్యవసాయరంగంలో ఈ సమస్యలు సంభవించాయి వాటి పరిష్కారానికి అని అయిన అన్నారు

రిపబ్లికన్‌పార్టీ నాయకురాలు శ్రీమతి కె ఈశ్వరీబాయి 1974-75 సంవత్సరపు వోట్‌ఆన్‌అకౌంట్ బడ్జెట్ ప్రజలలో ఏమాత్రం ఆసక్తిని రేకెత్తించదని అన్నారు విద్యావంతులైన విరుద్యోగులకు పరిష్కారం అర్థరహితం అని అయిన అన్నారు.

సమాజం అందజేస్తూనే విషయంలో బడ్జెట్‌లో ఏ పథకాలేదు ఇదేమంతకొంగారడీ బడ్జెట్ అని అమె వ్యాఖ్యానించారు. ఇది సామాన్యులకి అర్థరాయకమైన విధంగా ఆయా పద్దులకు కేటాయింపులు లేవని అమె అన్నారు

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. వి. కృష్ణారావు ధరలు అకాశాన్నంటుతున్నందువల్ల ఆదాయపరి అనుదవిస్తున్న దుర్భర స్థితిని ఈ బడ్జెట్ పరిష్కరించలేదని అన్నారు సరకుల్లోలం స్థితి దయనీయంగా ఉన్నది. అవసరాలు పెరిగి పెరిగిపోతున్నది దాన్ని ఈ బడ్జెట్ ఏమీ చేయలేదు. రాజకీయ అవకాశవాదులకు బ్లాక్‌మార్కెట్ దళారులకు అధికారం వస్తుంది ఇది అనువైన బడ్జెట్ అని అయిన అన్నారు. రాజకీయ అస్థిర డోలాయమానాలను అదుపులో పెట్టడానికి ప్రభుత్వం యత్నించాలి పరిస్థితి తర్కలు తీసుకుంటే తప్ప సామాన్యుడి జీవితం దుర్భరమవుతుందని అన్నారు

శ్రీ ఎస్. వెంకటరత్నం, పబ్లిక్ ప్రతిపక్ష అమలు విషయంలో కేంద్రం ఎన్నో లాగాలుచేసి మరిచా అవరణలో విప్లవమైన మార్పులు ఉన్నాయని రాష్ట్రంలో పంటలు ఎక్కువ పండిగలడికి పెరిగినప్పటికీ పేదలు పేదలుగానే ఉన్నారు.

పంచాంగం

మంగళవారం, మార్చి 19

స్వస్తిశ్రీ క్రోధనామ సంవత్సరం ఫాల్గుణ శుక్ల ఏకాదశి రాత్రి గం. 9-41 నిముషాలవరకు తదుపరి ద్వాదశి ఉత్తరాషాఢ ఉదయం గం 7-41 నిముషాలకు తర్వాత శ్రవణం. వర్జ్యం మధ్యాహ్నం గం 11-42 నిముషాల నుండి గం 1-29 నిముషాల వరకు.

దినమంతయూ స్వయాచారణముగా శుభము.

ఉపయము ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ, సెక్కులేనికీకూ, శిక్షారంగ సంబంధ విషయములకూ, గృహ నవకీయందు మార్పులకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ గృహములు భూములు కొనుగోలుచేయుటకూ, బహిరంగ సభలకూ శుభము.

వ్యాపారి వెంగళం- వెండి బంగారములు పాత్రలు, షీర్లు ధర హెచ్చును. మానెలు, భూనెగింబలు ప్రతి, ఇనపవార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

మంగళవారం 19, మార్చి 1974

సాహసోపేత నిర్ణయం

వ్యవసాయిక ఎరువుల పంపిణీ వ్యవస్థను పూర్తిగా ప్రభుత్వ పర్యవేక్షణ క్రిందకు తీసుకున్న రాష్ట్రమంత్రి మండలి నిర్ణయం పట్ల రాష్ట్రంలోని లక్షలాది సన్నకారు, మధ్యరకం వ్యవసాయదారులందరూ హర్షం వ్యక్తపరిస్తారు:- సాధారణంగా ఇంతటి గురుతర బాధ్యతను చేబట్టడానికి ప్రభుత్వాలు వెనుకాడతాయి:- కాని ధైర్యానికి మారుపేరైన ముఖ్యమంత్రి వెంగళరావుగారు సాహసోపేతంగా వ్యవహరించి విజయం సాధించగలరనే ఆత్మ విశ్వాసంతో ఏదీ ఏమైనా సరే ఎరువుల పంపిణీలో దట్టంగా పెరిగిన 'అవినీతిని అరికట్టాలనే తీరాలనే సంకల్పంతో ఒక నిర్ణయానికివచ్చారు:- ఈ విషయంగా అతోదించి గుండె దిటవుతో వ్యవహరించగలిగే పరిపాలనా దక్షుడని ఆయన మరొకసారి రుజువు చేసారు.- వ్యవసాయరంగం నేడు అనేకానేక సమస్యలను ఎదుర్కొంటున్నది:- నీటి కరువు, ఎరువు కరువు రైతుల్ని వేధిస్తున్నాయి - అటు జాతీయ పరిస్థితుల్ని చూడబోతే అధిక ఆహారోత్పత్తి ప్రాణావసరంగా పరిణమించింది:- ప్రభుత్వం తనకు శక్తికున్నంత మేరకు వ్యవసాయరంగానికి సమస్త సహాయాన్నీ అందించాలి:- అసలే రసాయన ఎరువులకు తీవ్రమైన కరువు ఏర్పడ్డది:- కారణాలు అందరికీ తెలుసును,- వాటిని మళ్ళీ ఉటంకించి కేంద్ర వైఫల్యాలను విమర్శించడం వృధా.- నేటి వాస్తవికతను తీసుకొని ఉన్నంతలో అందరూ సవ్యంగా వ్యవహరించడం తప్ప మార్గాంతరం లేదు.

దురదృష్టవశాతూ ఎరువుల పంపిణీలోనూ వ్యత్యయంలోనూ దట్టమైన అవినీతిఅలముకుంది.- ఆ రెండింటిని నిర్వహిస్తున్న వర్గాలవారు సంఘ వ్యతిరేకులుగా ప్రజా పీడకులుగా తయారై అక్రమ ధనార్జన ఒక్కటే ధ్యేయంగా పెట్టుకున్నారు:- సరుకు దాచేసి ధాకులో ఐదు రెట్లు ఖరీదుపెంచి సొమ్ము చేసుకొంటున్నారు:- క్రిందటి వారం ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుగారు కరీంనగర్ జిల్లా అంతటా జైత్రయాత్ర వంటి పర్యటన జరిపారు:- అడుగడుగునా ఆయనకు అనన్యమైన స్వాగతం లభించింది:- ఇంచుమించు ప్రతి పంచాయతీ సమితిలో నూ ముఖ్యమంత్రిగారు ఆయనతోపాటు పర్యటించిన రవాణా శాఖమంత్రి శ్రీ చొక్కారావుగారు ప్రసంగించి వ్యవసాయదారుల ఈతి బాధలన్నీ సాకల్యంగా చర్చించారు:- ప్రతి చోటా ప్రతినోటా ఎరువులకరువు బ్లాక్ మార్కెటూ—వాటిప్రసక్తేవిన వచ్చింది:- అవినీతి ఎంతగా ముదిరిపోయిందో ముఖ్యమంత్రి స్వయంగా తెలుసుకోగలిగారు.- ఎరువుల పంపిణీ విషయంలో కూలంకషమైన మార్పు వెంటనే ప్రవేశ పెట్టాలని నిశ్చయించారు.

సమస్యను రెండు భాగాలుగా విభజించవచ్చు:-[1]తీవ్రమైన కొరతవల్ల ఉద్భవించిన అవినీతి:- దాన్ని కూకటి వేళ్లతో తుంచివేయడం ఒక భాగం:- [2]బాక్ మార్కెటును పూర్తిగా నిర్మూలించి పంపిణీని నిర్దిష్టంచేసినా ఎరువుల కొరత సమస్యమాత్రం తీరదు - రైతుల అవసరాలను తీర్చగలిగేటంతటి సరుకు ప్రస్తుతానికిలభ్యంకాదు - ఉన్నదాంటోనే అందరూ సక్రమంగా న్యాయంగా పంచుకోవాలి — ఎరువుల కొరత బాధ మున్ముందు ఇంకా హెచ్చుతుందిగాని తరగదు:- అందువల్ల రైతులు కేవలం రసాయనిక ఎరువులపైనే ఆధారపడకుండా పచ్చిఎరువులవైపు, కంపోస్టువైపు దృష్టి మరల్చి వాటి వినియోగాన్ని ఎక్కువ చేసుకొని తద్వారా అధికోత్పత్తి సాధించగలగాలి:- గ్యాసు పొయ్యి లేనిదే వంట చేయడం ఊహించరాదని ఏగ్రహిణైనా మొరాయించడం ఎంత హాస్యాస్పదమో రసాయనిక ఎరువులు లేనిదే అధికోత్పత్తి అసాధ్యమని రైతులు పట్టుపట్టడం అంతే హాస్యాస్పదం— పైగా అలాంటి మనస్తత్వం తమకూ రాష్ట్రానికిహానికరం:- కనుచూపు మేరలో ఎరువులకొరత తీరదని ఎంత త్వరగా గ్రహిస్తే అందరికీ అంత మంచిది:- పంపిణీ అక్రమాలనూ మూలకొరతనూ కలిపి ఆలోచించరాదు.

పర్యటన ముగించుకొని హైదరాబాదు చేరుకున్న వెనువెంటనే ముఖ్యమంత్రిగారు మంత్రిమండలి సమావేశాన్ని ఏర్పాటు చేశారు:- పంపిణీ వ్యవస్థను పూర్తిగా ప్రభుత్వ ఆజమాయిషీలో ఉంచాలని మంత్రిమండలి నిర్ణయం తీసుకున్నది — ప్రస్తుతం పంపిణీ, విక్రయం చేస్తున్న మార్కెటింగ్ సొసైటీలవారు, ప్రైవేటు వర్తకులూ ఇకమీదట కేవలం స్టాకిస్టులుగా మాత్రమే వ్యవహరిస్తారు:- వ్యవసాయ దారులకు ప్రభుత్వం ఎరువులకార్డులు ఇస్తుంది.- కార్డులమీదనే ఇక మీదట అవసరాలను నిర్ణయించి ఎరువుల్ని సరఫరా చేస్తారు:- ప్రొక్యూర్ మెంటు లేవికి ఎరువుల పంపిణీకి లంకె పెడతారు:- రాష్ట్రస్థాయినుండి గ్రామ పంచాయతీస్థాయివరకూ ఎక్కడి కక్కడ కమిటీలు నియమిస్తారు — వ్యవసాయదార్ల కోటాలను ఆ కమిటీలు నిర్ణయిస్తాయి - వరకం బాహ్య దృష్టికి సజావుగానే కన్పిస్తున్నది:- అయితే ఆచరణలో అది ఏరూపం ధరిస్తుందో ఇకమీదట చూడాలి:- నిన్నటికి నేటికి తేడా ఉంది:- ఎరువుల పంపిణీలో న్యాయం జరుగుతుందనిగానీ, వర్తకులు బ్లాక్ విక్రయం మానుకుంటారనిగానీ రైతులు ఆశించలేదు — ఆశలేని చోట ఆశాభంగం ఉండదు:- ఇవాళ ప్రభుత్వం స్వయంగా ముందుపవచ్చి పంపిణీ సక్రమంగా జరిగేటట్లు చూస్తానని అభయమిస్తున్నది:- గనుక ఇకమీదట న్యాయం జరుగుతుందని వ్యవసాయదార్లు కొండంత ఆశతో ఎదురుచూస్తారు:- ఒక వేళ పథకం విఫలమైతే రైతుల అసంతృప్తి పదిరెట్లు పెరుగుతుంది.- ఈ ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెయ్యి కన్నులతో పంపిణీ తతంగాన్ని కనిపెడుతూ ఉండాలి - ప్రభుత్వం గుడ్డితనం బాధ్యతస్వీకరించింది:- ఆశయం చాలా గొప్పది:- అభ్యుదయకరమైనది - అయితే అడుగు తడబడకుండామాత్రం ప్రభుత్వం చూసుకోవాలి:— ముఖ్యమంత్రి వెంగళరావుగారు ఇవన్నీ తెలిసినవారు గనుక కార్యదక్షులు గనుక ఇక మీదట రైతులను న్యాయంగా చేకూరేటట్లు ఎరువుల పంపిణీ జరుగుతుందని ఆశించుదాము.

వోట్ ఆన్ అకౌంట్ అంచనాలు

(1వ పేజీ తరువాయి)

దిగువది రాజాం సేద్యాన్ని 1974-75సంవత్సరంలో 22 లక్షల 14 వేల హెక్టారుకు విస్తరింప చేయనున్నట్లు ఆర్థిక మంత్రి చెప్పారు

వేరుశనగ, ఆముదాలు, ప్రొద్దుతిరుగుడు పువ్వు, మొక్క జొన్నల ఉత్పత్తికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను 1974—75లో అమలు యాభై వేల ఎకరాలకు విస్తరింపజేసారు

గుంటూరు పశ్చిమం జిల్లాలోని రెండు లక్షల పది వేల ఎకరాలలో అదనంగా నీరిచ్చి కలిగిన పొడుగు పింజ పత్తిని వేసారు ఈ యేడాది మరో రెండు లక్షల ఎకరాలకు దీనిని విస్తరింపజేస్తారు

పోచంపాడు క్రింద సాగు

పోచంపాడు, నాగార్జునసాగర్, నిజామ్ సాగరాల క్రింద ఆయకట్టు అభివృద్ధికి తీసుకొంటున్న చర్యలను ఆర్థిక మంత్రి వివరించారు

పోచంపాడు పాజెక్టు క్రింద 1975 జూలై నాటికి లక్షా యాభై వేల ఎకరాలకు నీటి సాగు లభిస్తుంది. ఈ ప్రాజెక్టుకు కాంబడ్జెట్‌లో 14కోటు కేటాయించారు

పదంచ బ్యాంక్ కార్యక్రమం క్రింద కేటాయించవలసిన మొత్తమిది ఈ ప్రాజెక్టు పనుకూడా వేగంగా అరుగుతున్నది పెద్ద కాలువ 42/4 మైలు దాకా తవ్వకం పూర్తయింది రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన నిర్మాణ సంస్థకు కాంట్రాక్టింగ్ పనిని అప్పగించారు

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 5 కోట్లు కేటాయించారు పానింగ్ కమిషన్ మరో 10 కోట్ల రూపాయల సహాయాన్ని అదనంగా సమకూర్చుతున్నది 1975 జూన్ నాటికి అదనంగా 61,800 హెక్టారుమేరకు నీటిసాగు లభిస్తుంది

విజాసాగర్ ప్రాజెక్టుకు 50 లక్షల రూపాయల కేటాయించారు అరు శతకోటి మనుషులుగుండా నీటిని తిరిగి నింపే లేకొట్టు ఇలాశయ శక్తిని మెరుగుపరుస్తారు. దీనివల్ల ఇప్పుడున్న ఆయకట్టు అభివృద్ధి-దడమేగాక, ఇప్పటివరకు అభివృద్ధి-దని 85వేల ఎకరాలకు నీరు లభిస్తుంది సీలేరేట ఎత్తు పెంచే పనికూడా ప్రారంభిస్తారు

నిర్మాణం కొనసాగుతున్న తాండవ జలాశయం, ఇదివర్తి గాలుల దిన్నె, పర్లా, ఊకచెట్టి మొదలైన ప్రాజెక్టులకోసం 280 లక్షలు కేటాయించారు

1974—75లో అదనంగా 38 వేల ఎకరాలకు నీటి సాగు సౌకర్యం కలగుతుంది 1974 జూన్ నాటికి పూర్తయ్యే విస్తరణతో నీటి సాగు పనులకు 1975 మొదట మూడు నెలల్లో "ప్రాధాన్యత" ఇవ్వ లేపట్టాలని నిర్ణయించారు.

అర్థిక మంత్రి తన సంకల్పం పొరంభంలో, ఇది వాయిదా నెలలకోసం మాత్రమే 'వోట్ ఆన్ అకౌంట్"గా ప్రవేశ పెడుతున్నట్లు వివరించారు.

వచ్చే ఏప్రిల్‌లో విధాన సభకు ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఈ సంవత్సరపు ఆయవ్యయాల లెక్కలను ప్రవేశ పెడుతున్నట్లు కూడా ఆయన చెప్పారు

ధరల పెరుగుదలను గురించి ప్రసావించి ధరలను అదుపులోపెట్టే పథకాన్ని సాధ్యాలు రాష్ట్ర ప్రభుత్వ చేతులోలేవని అర్థిక మంత్రి అన్నారు నిజానికి ఈ పరిణామం మనదేశంలోవేగాక, ప్రపంచ అంతటా కనిపిస్తున్నదన్నారు. పంపిణీయం తాంగాన్ని పటిష్టం చేయడం ప్రభుత్వం ధరల్ని అరికట్టడానికి తీసుకొంటున్న చర్యలలో ఒకటిగా ఆయన పేర్కొన్నారు

"అవసరాలకు, సప్లయికి మధ్యనున్న కొరత చలితంగా ధరలు పెరుగు పడకుండా పెరిగటం మూలంగా పాటిల సాంఘిక, ఆర్థిక దుష్ఫలితాలు వాకుతెలుసు అయితే ఇందుకుగల కారణాలను దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా పరిశీలించి తక్షణ నివారణ చర్యలను తీసుకుంటేతప్ప లేకపోతే పరిస్థితి మరింత మనకు దొరకకపోవచ్చని నా అభిప్రాయం. అర్థిక వ్యవస్థ స్థంభించిపోకుండటానికి, ధరలు విపరీతంగా పెరగకుండటానికి మూలకారణాలు— ముఖ్యంగా సాధారణ పరిస్థితి కాలంలో పెట్టుబడులు బాగా తక్కువగా వుండటం, తత్ఫలితంగా అభివృద్ధి ప్రమాణం సరిపడలేకపోవుటమూ కాబట్టి మన ఆర్థిక విధానాన్ని తిరిగి తీర్చి దిద్దుకోవలసి వుంటుంది— ఉత్పత్తికి దోహదపడే రీతిన పెట్టుబడులను పెంచాలి. సత్వర ఫలితాలను ఇచ్చుటలో పాటు, 'సాంఘిక న్యాయం వుండే పెరుగుదల' అని మన ప్రజాస్వామిక లక్ష్య సాధనకు కూడా ఇది ఉపకరిస్తుంది" అని ఆయన అన్నారు

ఆదాన అర్థిక సంవత్సరం తీరు, వసూళ్లు రాష్ట్రానికి 776,01 కోటు లభించగలవ' ఆయన చెప్పారు రుణభారపు తగింపు పథకం క్రింద, అర్థిక సంవత్సరం 81-8-74 లేదిన వరకు రుణదాతలు కొరదలా దరఖాస్తులన్నిటిని లెక్కించి వాటి నిజాధికారాలను సవరించాలని సిఫార్సు చేసింది ఇందు మూలంగా రాష్ట్రానికి సమకూరే వెసులుబాటు అనుదిన ప్రణాళికా కాలంలో 191 కోటు 20 లక్షల వరకు ఉంటుందని కూడా ఆయన అన్నారు

అరికట్టడానికి సమగ్ర తీరు పథకంగా, వచ్చే సంవత్సరపు బడ్జెట్‌లో కేటాయింపులు ఈ రంగంలో అధికం చేయబడినాయి నీటి సాగు పథకాలు రోడ్లు భవనాలు అనుసంధానాలు నిర్వహణ, నీటి సాగు పనుల నిర్వహణకై ఎకరానికి 6రూపాయల చొప్పున కేటాయింపు చేయబడింది రాష్ట్ర పభుత్వ ఆమోదించిన తొలి ప్రణాళికలో వున్న రోడ్ల విషయంలో 1974-75బడ్జెట్ అంచనాల పూర్తి కేటాయింపు చేయబడింది అర్థిక సమస్య అనుసరించిన సూత్రం ప్రకారం భవనాల నిర్వహణ కేటాయింపు కూడా అధికం చేయబడింది అన్నారు

పారిశ్రామికీకరణలో ఉన్నతి వ్యవసాయరంగం లో పలితాత్పాహనకరంగాలేనని ఆర్థిక మంత్రి అన్నారు వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదలవల్ల కలిగిన లాభాన్ని పారిశ్రామిక ఉత్పత్తిలో తిరుగుదిలం నిరుపయోగం చేసిందన్నారు కాగ్నసాయిక్ మిరిపదార్థాలు అందుబాటులో లేకపోవడం విద్యుచ్ఛక్తి కొరత ఈ పరిస్థితికి కారణాలని ఆయన పేర్కొన్నారు

ప్రణాళికా పెట్టుబడి

ఐదవ ప్రణాళిక వ్యయం 1115 కోటు రూపాయలని ప్రస్తుతానికి నిర్ణయించినట్లు అర్థిక మంత్రి ప్రకటించారు ఇందులో 1974-75 వ్యయం 136 కోట్ల 94లక్షలు

"రాష్ట్ర వనరులను అధికం చేసుకుంటుండగా, కేంద్ర సహాయం మాత్రం రూ 53 15 కోట్లే 1973 74 ఆర్థిక పథకాలలో మొట్టమొదటి అ-గిరించిన దానికన్న కూడా తక్కువే అయినప్పటికీ ప్రణాళికను సరిగా ప్రారంభించాలంటే, అందుకు కేంద్ర సహాయాన్ని కొంతమేరకు అధికం చేయక తప్పదు" అని ఆయన అన్నారు

"నీటిపారుదల, విద్యుత్శక్తి రంగాల్లో కొరవడిన కార్యక్రమాల దృష్ట్యా, మొత్తం వ్యయంలో 61 శాతాన్ని ఈ రెండు రంగాలకూ కేటాయించాం— నీటి సాగుకు 25 శాతం, విద్యుచ్ఛక్తికి 26 శాతం వ్యవసాయం, అనుబంధ కార్యక్రమాల కేటాయింపు రూ. 11 50 కోట్ల నుంచి రూ 15.85 కోట్లకు పెంచబడింది డిపి ఎపి యస్ యస్ డి యస్ యస్ ఎ యల్ కార్యక్రమాల విషయంలో రాష్ట్రపు వాటాను భరించటానికి గాను ఒకకోటి రూపాయలు ప్రత్యేకంగా కేటాయించబడినది ఇది కాక, అదనపు కేంద్ర సహాయం ఈ కార్యక్రమాలకు లభించగలదని అనుకుంటున్నాం పర్యాశమల కేటాయింపు ప్రస్తుత సంవత్సరపు రూ 2 21 కోట్ల నుంచి రెట్టింపు రూ 4-4 కోట్లకు పెంచబడింది అలాగే పాఠశాల కార్యక్రమాలకుగాను కేటాయింపు రూ 14 86 కోట్లనుంచి రూ 20-43 కోటుకు పెంచబడింది మొత్తంలో చేర్చిన అంశాలు—కనీస అవసరాల కార్యక్రమం క్రింద ప్రాథమికవిద్యకు గాను రూ 135 లక్షల ప్రజా రోగ్యం క్రింద రూ 100 లక్షలు పారిశుద్ధ్యం, గిరిజనులు, మిగతా వెనుకబడిన వారాలు వారికి ఇళ్ళస్థలాల సంపాదనకుగాను రూ 160 లక్షల ప్రణాళికలని కేటాయింపులను పరిశీలించేప్పుడు ప్రస్తుత సంవత్సరాంతంలో చాలా సందర్భాలలో నిర్దిష్టమైన ఖర్చుకుతగు కేటాయింపులు చేయబడి 1974-75లో ఇప్పుడుచేసిన కేటాయింపుల కొత్తపథకాలకు కూడా పూర్తిగా వరిస్తాయి ఇప్పుడు నేను రాష్ట్ర ప్రణాళికలో సంగ్రహంగా సూచించిన కేటాయింపులకు అదనంగా, కేంద్ర ప్రతిపాదించే పథకాలకై దాదాపు రూ 16 కోట్లమ సమకూర్చాం అని ఆయన చెప్పారు

అదు అంశాల పథకం క్రింద కేంద్రం నుండి అదనపు నిధులు రాగలవని అనుకొంటున్నాయి శ్రీ రామరావు దొరెడ్డి చెప్పారు

ఎరువుల కొరత సమస్యను ప్రస్తావించి ఉన్న ఎరువుల నందే సౌర్యమైనంత ఎక్కువ దిగుబడిని పొందేవిధంగా జాతీయ సాయిక ఉత్పత్తి వ్యూహాన్ని తీర్చిదిద్దుకోవాలని ఆయన అన్నారు

పాడి పరిశ్రమాభివృద్ధి పథకాలను వివరిస్తూ హైదరాబాద్ పాడిపశువులతో ఒక 'మిలోక' కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని అనుకొంటున్నామనీ, వేరుశనగ ఆధారంగా ఉండే పాల ఉత్పత్తికి పంపిణీకి ఇది ఉపయోగిస్తుందని ఆయన చెప్పారు

మత్స్య పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు గైకొంటున్నటుకూడా అయిన తెలిపారు

చేనేత పరిశ్రమ

చేనేత పరిశ్రమ అభివృద్ధికి తీసుకొంటున్న చర్యలను ఆయన ఇలా వివరించారు

చేనేత పనివారల సమస్యలపట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధను చూపుతోంది వివిధ గతులను ఎరుగుపడేందుకై కల్పించిన ప్రతిపాదనలను, దూరాలోచించేందుకుగాను అధికారులతోనూ చేనేత పరిశ్రమ ప్రతినిధులతోనూ ఒక పక్షేశ సంఘాన్ని ఏర్పాటుచేయాలనికి ప్రభుత్వం నిశ్చయించింది చేనేత వస్త్రాలపై ముడిసరుకు సంబంధించిన అన్ని విధమైన అభ్యర్థనల పరిష్కారానికిగాను తగిన నిధులను 1974 మార్చి అంతరువాత సమకూర్చటానికి కూడా ప్రభుత్వం నిశ్చయించింది. సహకార, ప్రైవేటు రంగాలనుంది చేనేతరంగానికి నూలును సరసరధరలకు పట్టణాలలో పథకానికై అదేశించిన పతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తోంది 12 400 పవర్ మగ్గాలకోటాపూ రిగానికియోగమయేందుకుగాను తమగ్గాలను ప్రైవేటురంగానికి కేటాయించటాన్ని మంజూరుచేసేం ఉనికర్యాలు జారీచేయబడినవి రాష్ట్రంలో ఒకొక్కటి దానికి 25 000 కదుకు-దే నూలుగు సహకార సూలు మిలులను నెలకొల్పటానికి కేంద్ర ప్రభుత్వం లైసెన్సుల కచ్చిందన్ని సంతోషాలను గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను

పరిశ్రమలు

పారిశ్రామికాభివృద్ధి ప్రస్తావించి అయిన ఇలా అన్నారు.

"ఆంధ్రప్రదేశ్ పరంగా జాతీయ సాయిక రాష్ట్రం కాబట్టి రాష్ట్ర అర్థిక వ్యవసలో వైవిధ్యానికి కావలసిన అవకాశాలేకు దాపుడ వెంట్యం వున్నప్పుడే అభివృద్ధి వేగంగాను వుంటుంది సమపాళ్ళలో వుంటుంది తగిన ఉద్యోగావకాశాలు వుంటవి— ముఖ్యంగా విద్యావంతులకు అందుకనే పారిశ్రామికీకరణను ముఖ్యంగా వెనుకబడ్డ పాంతాలో త్వరితం చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది

"రాష్ట్రంలో పరిశ్రమల వ్యాపిక రెండు ముఖ్య విషయాలు అడుపడుతున్నాయి — 1 ఉత్పాహకత్వంకు తగినంత ప్రోత్సాహం లేకపోవటం (2 ఆర్థిక అంతర్వ్యవసరగినంతగా లేకపోవటం రాష్ట్ర ప్రభుత్వ సూచనపై, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో విపరి పాంతాలను పారిశ్రామికంగా వెనుకబడ్డట్లు పకటించింది ఈ ప్రాంతాలో పరిశ్రమలకు పెట్టుబడిలో 15శాతం కేంద్రంనుంది విరాళంలభిస్తుంది కాగా రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర పదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషను ఏర్పాటు చేసింది.రాష్ట్రంలో ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలో పారిశ్రామిక ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యాలను అభివృద్ధిపరచే నిర్దిష్ట లక్ష్యంతో ఈ సంస్థ ఏర్పాటు చేయబడింది. రాష్ట్రంలో పారిశ్రామికీకరణను త్వరితం చేయటానికి ఈ రెండూ దోహదపడగలవని నా విశ్వాసం. తద్వారా రాష్ట్ర సాయిలో సమన్వయ సమాజాన్ని ఏర్పాటు చేయటానికి కూడా ప్రభుత్వం నిశ్చయించింది.ఉత్పాదకులకు ఒక అవసరుంది మరొక అవసరం తీరగుతూ వుండకుండా, వారికి తోడ్పడ కొత్త పరిశ్రమలకు తగు సౌకర్యాలను సమకూర్చడానికి, అవసరమైన విధి అ-ాలను పూర్తి చేయటానికి ఈ సంఘాలు తోడ్పడుతాయి

"రాష్ట్రంలోని రెండు పాంతాలోఇప్పటికున్న రెండు పారిశ్రామిక సహాయ ఏర్పాట్లన్నీ రాష్ట్రమంతటికీ ఒకే సమగ్రతనాన్ని రూపొందించాలని ప్రభుత్వం అనుకుంటోంది

తెలంగాణా ప్రాంతంలో పరిశ్రమల అభివృద్ధికోసం ఉపయోగపడే దుకై ఒక పారిశ్రామిక ప్రణాళిక పూర్వ హైదరాబాద్ రాష్ట్రంలో ఏర్పాటు చేయబడింది ఈ విధి యొక్క రొక్కపు నిల్వలోంది రూ. 5కి లక్షల మొత్తం తెలంగాణాలో పరిశ్రమల అభివృద్ధికి 1974-75లో ప్రత్యేకంగా కేటాయించబడింది—మామూలు ప్రణాళిక కేటాయింపులకు అదనంగా.

రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల ప్రోత్సాహంకోసం ఏర్పాటుచేసిన సంస్థలముఖ్యంగా ఎ పి ఐ డి.సి, ఎ పి యస్.యస్ ఐ డి సి. ఎ పి యస్.ఆర్ టి సి మంచివనిచేస్తున్నాయి ఎ పి ఐ డి సి సంయుక్తరంగంలోచేపడిన మినీ స్టీల్ ప్లాంట్ కొత్తగూడెం), ప్లైవుడ్ ఫాక్టరీ (సంపబోడవరం-తూర్పు గోదావరి జిలా ఏజెన్సీ పాంతం) ఇదివలే ప్రారంభింపబడటం గొప్పవనత్నుంగుకు తెలుపుగదా

"మన రాష్ట్రంలో ఎన్నిటిని నెలకొల్పటానికి వీలందో అన్ని కేంద్ర ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది వైజాగ్ స్టీల్ ప్లాంట్ కోసం భూమి సంపాదన కార్యక్రమం త్వరితగతిగా కొనసాగుతోంది సివిల్ నిర్మాణ కార్యక్రమం 1974-75లో ప్రారంభం కావచ్చు. స్థానికులకు పనిపాటలు లభిస్తాయి. కాకినాడలో పెట్రోలియం పైప్ లైన్ కోసం, అనంతపురం జిలా తాడిపత్రి లో సిమెంటు ఫ్యాక్టరీకి ప్రైవేటు రంగానికి ఇంటెంట్ లెటర్స్‌ను కేంద్ర ప్రభుత్వం జారీచేసింది సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పబ్లిక్ రంగం కింద అయిదవ ప్రణాళిక కాలంలో కాకినాడ, అదిలాబాద్, ఎర్రగుంట్ల వద్ద సిమెంట్ ప్లాంట్లను నెలకొల్పుతోంది ఈ పాజెక్టులన్నీ పని 1974.75లో ప్రారంభం కావచ్చునని అనుకుంటున్నాం

"దేశంలో విద్యుచ్ఛక్తి కొరత తీవ్రంగా ఏర్పడిన వలితంగా బొగ్గు ఉత్పత్తిని తక్షణం అధికం చేయటం జాతీయఅవసరంగా పరిణమించింది అందుకని సింగరేణి బొగ్గు గనుల విస్తరణ కార్యక్రమాన్ని అయిదవ ప్రణాళిక కాలంలో దేపటాలని ఉద్దేశించబడింది— అర్థ అంచనా రూ 60కోటు ఇప్పటికే మిలియన్ టన్నుల ఉత్పత్తిఅయిదవ ప్రణాళిక ముగిసేటప్పుడు దాదాపు 13 మిలియన టన్నులకు పెరుగుతుంది. సింగరేణి బొగ్గు గనులలో రాష్ట్ర ప్రభుత్వపు పెట్టుబడికి గాను, వచ్చే ఏడాది ఒకకోటిరూపాయల మొత్తం కేటాయించబడింది. ఈ విస్తరణ కార్యక్రమం వలితంగా. అదనంగా 35 000మందికి ఉద్యోగావకాశాలు లభించగలవు

విద్యుచ్ఛక్తికి సంబంధించిన వివిధ కేటాయింపులను ఆయన ఇలా వివరించారు

ఏప్రిల్ కొత్తగూడెం 110 మెగావాట్ల మొదటి యూనిట్టు త్వరలో ఉపయోగంలోకి రానున్నదనుకుంటున్నాం. 1974 సెప్టెంబరులో రెండవ యూనిట్టు కూడా పనిచేయనున్నది కొత్తగూడెం 8వ దశను పూర్తి చేయటానికిగాను రూ. 8 17 కోట్ల మొత్తం కేటాయించబడింది.

"దిగువ సిలేరు పాజెక్టు పని వేగాన్ని మరింత వేగిరపరచాలని అనుకుంటున్నాం ఒక్కొక్కటి 110 మెగావాట్లు ఉండే నాలుగు యూనిట్లు ఈ ప్రాజెక్టు క్రింద ఏర్పాటు చేయబడతాయి 1975 జూన్‌కల్లా మొదటి యూనిట్ పనిలోకి వస్తుంది. వచ్చే సంవత్సరం ఈ ప్రాజెక్టుకు రూ 14 కోట్ల మొత్తం కేటాయించబడింది

"1977జూన్ నాటికి మొదటి యూనిట్ పనిలోకి వచ్చేటట్లుగా శ్రీశైలం పాజెక్టు పనిని దశలవారీగా పూర్తిచేయడానికి అభిప్రాయపడుతున్నాం శ్రీశైలం కేటాయింపును 1974-75లో రూ 11కోటుకు పెంచాం

"కొత్త పాజెక్టుల గురించి కొత్తగూడెం నాగార్జునసాగరు రూ 45కోటు కేటాయించబడినవి ఇది కాక విజయవాడ థర్మల్ పథకానికి కావలసిన కనీసపుకేటాయింపు సమకూర్చబడింది

అంతరాష్ట్ర పంపిణీ గురించి ప్రస్తావిస్తూ బంగార లెక్కలను తేల్చి సత్వరంగా పంపిణీ చేయడానికి అవసరమైతే ఎత్తైన యంత్రాంగాన్ని నియమిస్తామని అయన చెప్పారు

పరిశీలించిన భూసంస్కరణల చట్టాన్ని రాజ్యాంగం తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చిన తర్వాత చట్టాన్ని అమలు జరపటానికి పూనుకొంటామని అర్థిక మంత్రి అన్నారు

విద్య

ప్రణాళిక క్రింద విద్యారంగంపై కేటాయింపు రూ: 400లక్షలు ఇందులో ప్రాథమిక విద్యకు, కనీసావసరాల కార్యక్రమానికి రూ 185 లక్షలు కేటాయించబడినది

ప్రాథమిక విద్యారంగంలో, బాలుర విషయంలో 100కి నూరుపాళ్ళు, బాలికల విషయంలో 80శాతం మందికి (6.11 సంవత్సరాలు అయిదవ ప్రణాళిక అయిలోగా చేర్చుకొనటానికిగాను అదనపు వసతులను అయిదవ ప్రణాళిక ఆఖరులోగా సమకూర్చాలని ఉద్దేశం అంటే అదనంగా రూ 12 04 లక్షలమంది పిల్లలను చేర్చుకొనటం, అదనంగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను 81 000 మందిని నియమించటం అన్నమాట.

పిల్లల ప్రవేశాన్ని, హాజరును ముఖ్యంగా బాలికల విషయంలోనూ దుర్బలవర్గాలవారి పిల్లల విషయాలలోనూ మెరుగుపరచేందుకై పిల్లలకు ఒకొక్కరికి రూ 5 లు చొప్పున 60 000 మంది పిల్లలకు బడ్జెట్టు ఇవ్వాలని ఉద్దేశించబడింది అలాగే పీల్కుకు రూ 40 లు చొప్పున 10 000 మంది బాలికలకు హాజరు స్థాలుకు నివ్వాలని అనుకుంటున్నాం ప్రైవేటు సెకండరీ విద్యాస్థాయిని అభివృద్ధి పరచేందుకని ఉద్దేశించబడిన కార్యక్రమాలో ఒకటి—"సమపద్ధతి గ్రాంట్లు" విధానం మరొక 640 తరగతి గదుల నిర్మాణానికి గాను వచ్చే ఏడాది బడ్జెటులో రూ 19—20 లక్షల మొత్తం కేటాయించబడింది. గిరిజన అభివృద్ధి బాకల్లో కొత్త ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేయాలని కూడా ఉద్దేశించబడింది. ఇందుకు తగిన కేటాయింపు 1974—75 బడ్జెట్ అంచనాలో సమకూర్చబడింది. ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయుల అవసరం దృష్ట్యాను, ఉన్న ఉపాధ్యాయులకు ట్రెయినింగ్ సమకూర్చవలసిన అవసరం దృష్ట్యాను స్కూలు టీచర్ ట్రెయినింగు సంస్థలు తెరిగి వెంకొల్పాలని, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాం. ఇందుకని వచ్చేఏడాది బడ్జెట్‌లో రూ 88 90 లక్షల మొత్తం కేటాయించబడింది. కొన్ని ఎంపికచేసిన ప్రాథమిక పాఠశాలలను అభివృద్ధిపరచేందుకై రూ. 40 లక్షలమొత్తంకేటాయించబడింది

5 మైళ్ళలోపు ఏ ఉన్నత పాఠశాలాలేని పాంతాల్లో 40 కొత్త హైస్కూళ్ళను ఏర్పాటు చేయటానికై రూ 17.80 లక్షల మొత్తం కేటాయించబడింది.

తెలుగుభ

పూర్తియౌవనం పొందండి

అత్యంతాధునిక విద్యుత్ పరికరాలతో చికిత్స జరుపబడును. నపుంసకులు, అంతర్హీనులకు పెండ్లి ప్రత్యామ్నాయం గాంచిన డా॥ రాజా ఎం.ఎస్. సంప్రదించి కొత్త జీవితాన్ని ఆరోగ్యాన్ని పొందండి. అన్నింట కేసుల విషయంలో 12 గంటల సమయం దాటిన వేళలు ఉ 9-00 నుండి రాత్రి 9-30

రాజా డిస్పెన్సరీ

స్టేషన్‌రోడ్ కాచిగూడ ఏజాడ్‌టాకీస్‌వద్ద హైదరాబాద్-27 ఫోన్: 62519.

(Khan & Sons)

తెండరు నోటీసు

1) పాలిసీ డిపార్టుమెంటు భారతప్రభుత్వం న్యూఢిల్లీ వారికి ఫర్నిచర్ మరియు ఫిటింగ్ సంబంధించి సీల్డ్ టెండరు కోరబడుతున్నవి

2) టెండరు అమోదింపబడిన పక్షములో ఒక సంవత్సరమువరకు అనుభవంలో ఉంటుంది. ఎన్నిక అయిన టెండరుదారు ఒడంబడిక చేసుకోవాలి. రు 2000/- ఎర్నెస్టుమని డిపాజిట్ చెల్లించాలి.

3) సీల్డ్ టెండరు పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ పి ఎ బి ఎస్ హైదరాబాద్-28కు 28-3-74 సాయంత్రము 3 గంటలకు లేక అంతకుముందు చేరాలి కవరుపైన రిజిస్టర్డ్ టెండింగ్‌గా టెండరు అంశం తేదీ 28-3-1974 అని వ్రాయాలి అదే రోజున టెండరు సా. 3.30 గంటకుతెరువబడును ఏదన టెండరును లేక అన్ని టెండర్లను ఎట్టి కారణము చూపెట్టకుండా విరాకరించే హక్కును పోలీసు ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్‌కుఉన్నది. విరాకరింపబడిన టెండర్లను గురించి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్

హైదరాబాద్-2

(DIPR & T.1422)

ప్రకటన

